7వ పాఠం నవంబరు 7-13

ఈ మాట వినుడి

సబ్బాతు మధ్యాహ్నము నవంబరు 7

ఈ వారమునకు చదువ వలసిన వచనములు : సంఖ్యా 13:26-30; యిర్మియా 36:20-26; 2దినవృ 36:15,16; 23:30-35; 1కొరింథి 10:6-12.

కంఠతవచనం : "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను" (1కొరింథి 10:11).

నేడు కొంతమంది ప్రజలు "వారి సత్యమును వారి అనుభవాలు, వారి అవసరములు, వారికున్న పరిమితులు, వారు నమ్మిన విషయాలు అవి ఏమైనను కావచ్చును. వారికి నచ్చిన విధముగా మాట్లాడుటకు ప్రోత్సహింపబడుచున్నారు. ప్రతి సత్యము న్యాయమైనవే అనే ఆలోచన ధోరణిలో ప్రజలు వెళ్ళుచున్నారు. వారిని ఎవరు మౌనపరచకూడదు. అయితే యేసుక్రీస్తు అనే సత్యముతో వ్రాయబడిన ఆయన వాక్యముతో చాలా లోతుగా నాటుకుపోయిన కొందరి వ్యక్తిగత భావాలు "సత్యములు" మధ్య విరోధము ఏర్పడితే ఏమి సంభవిస్తుంది?

కొందరు బైబిలు సంబంధమైన సత్యములను అంగీకరించి వారి పొరపాట్లనుండి తొలగిపోతారు. మరికొందరు వారి అబద్ధములనే నమ్ముకొని ఉండి పోతారు. సత్యమును అనుసరించి కొందరు వారి ప్రవర్తనను మార్చుకుంటారు. కొందరైతే సత్యముపై తిరుగుబాటు చేస్తారు. మానవ చరిత్ర ఇట్టి రీతిగా ఉన్నది.

బైబిలు ప్రవక్తలకు దేవుని యొద్ద నుండి వచ్చే వర్తమానములను వినుటకు ప్రజలకు ఇష్టముండదు. సాధారణముగా ఈ పరిస్థితి ఎక్కువసార్లు సంభవిస్తుంది. దానిఫలితముగా దేవుని ప్రవక్తలను విమర్శించుట, బహిష్కరించుట, చంపేస్తామని బెదిరించుట లేక కొన్నిసార్లు వారిని చంపివేయుట కూడా జరిగినది. (హెబ్రీ 11:32–38) ఇన్ని జరుగుచున్నప్పటికి దేవుని ప్రవక్తలు చాలా విశ్వాసముగా దైవ ప్రేరణతో వారికివ్వబడిన ప్రవచనమునకు సంబంధించిన మార్గనిర్దేశనమును ప్రజలకు ప్రకటించకుండా ఉండరు. వారికి వేరే మార్గములేదు. ఎందుచేతనంటే వారు ప్రజలకు ఇవ్వవలసిన వర్తమానము ప్రాణములను రక్షించే వర్తమానమై నందున వారు దానిని తప్పనిసరిగా ప్రజలకు అందిస్తారు. వ్యక్తిగతముగా ప్రవక్తకు ఏమి సంభవించినను దేవుని పని మాత్రము పూర్తవుతుంది.

–నవంబరు 14, సబ్బాతు దినమున ఈ వారమునకు సిద్ధము చేసిన సబ్బాతు బడి పాఠములను చదువుటకు సిద్ధపడుడి.

ఆదివారం నవంబరు 8

దేవుని ప్రవక్తపై కోపపడుట

వాగ్దాన భూమిని వెతుక్కుంటూ ఒక అరణ్య మార్గములో మిశ్రమ జన సమూహమును నడిపించుటలో ఉన్న బాధలు మరియు సంతోషము దేవుని చేత ఎన్నిక చేయబడిన నాయకుడైన మోషేకు తెలుసు.

సంఖ్యా 14:4-11 చదువుడి. ఈ వాక్యములలో ఏమి సంభవించినది? ప్రజలు మోషేతోను, అహరోనుతోను ఎందుకు కోపముగా ఉన్నారు?

ఈ వాక్యములను నిశితముగా పరిశీలించినయెడల ఇశ్రాయేలు జనాంగము దేవుని మీద వారి నమ్మకమును పెట్టకపోవుట వలన ఆయన మీద కోపముగా ఉన్నట్లు తెలుస్తున్నది. దేవుడు అంతిమ ప్రభువు మరియు యజమానిగా మోషే అహరోనులను తన మానవ ప్రతినిధులుగా నియమించుకొనుట వలన ఇశ్రాయేలు ప్రజల యొక్క కోపమునకు వారు గురికాబడినారు. మానవులందరు భౌతిక, మానసిక అవసరతలు తీరనప్పుడు క్షేమము కొరకై వారి అంతరంగములో ప్రేరేపణ కలుగుతుంది. భౌతిక, మానసిక క్షేమము బెదిరింపుకు గురైతే మానవులముగా మనము తీవ్రమైన కోపమునకు గురవుతాము. లేక అవివేకముగా ప్రవర్తిస్తాము.

సంఖ్యా 13:26-30 చదువుడి. ఇశ్రాయేలీయులు ఎందువలన అంతగా భయపడ్డారు? వారితో కాలేబు పంచుకున్న ప్రోత్సాహకరమైన మాట ఏమిటి?

వారికివ్వబడిన వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనే విషయములో వారి ముందున్న సవాళ్ళను గూర్చి భయము కలుగుట న్యాయబద్ధమైనదే. "అయితే మనుష్యులు వారి హృదయమును అపనమ్మకమునకు అప్పగించుకుంటే వారంతట వారు సాతాను యొక్క అధికారము క్రిందకు వెళ్లిపోదురు. మరియు సాతానుడు వారిని మోసము చేయుచు ఎంత దూరము తీసుకొని వెళ్ళునో ఎవరూ ఊహించుకొనలేరు" -ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలు పుట 389. మోషే తాను ఒక నాయకుడుగా, తన నాయకత్వము క్రింద తాను అధిగమించలేని ఒత్తిడిని ఆ సమయములో ఎదుర్కొనెను. ఇశ్రాయేలు ప్రజలలో చెలరేగిన భయాందోళనలు వెనువెంటనే పుట్టగొడుగుల మాదిరి రెట్టింపై పోయి మహా ఉద్రేకముతో మోషే అహరోనుల మీదున్న కోపమును బట్టి దేవునికి వ్యతిరేకముగా బహిరంగ తిరుగుబాటు చేసిరి. దేవునిచేత నియమింపబడిన ప్రవక్త నాయకుల స్థానములో వేరే నాయకులను నియమించుకోవాలని ఇశ్రాయేలీయులు చూచినపుడు (ద్వితి 34:10-12; సంఖ్యా 14:4). యెహోషువ మరియు కాలేబు వారి వస్త్రములను చింపుకొని ప్రజలనుద్దేశించి మీకు ఎన్ని భయములున్నను దేవునియందు నమ్మకముంచమని ప్రాధేయపడిరి. "యెహోవా మనయందు ఆనందించిన యెడల ఆ దేశములో మనలను చేర్చి దానిని మనకిచ్చును. మెట్టుకు మీరు యెహోవా మీద తిరగబడకుడి. ఆ దేశ ప్రజలకు భయపడకుడి" (సంఖ్యా 14:8,9).

అన్ని విషయాలు మనకు అనుకూలముగా జరిగిపోతున్నపుడు దేవుని యందు నమ్మకముంచుట సులభమే. అవునా, కాదా? అయితే ఏదైనా విపత్తు సంభవించినపుడు పరిస్థితి ఏమిటి? ఏదైన అసౌకర్యము ఏర్పడితే ఆ పరిస్థితుల్లో దేవునిపై నమ్మకముంచుట ఏమిటి? నీవెంత మంచిగా దానిని చేయగలవు?

సోమవారం **నవంబరు 9**

వర్తమానమును ధ్వంసం చేయుట : భాగం-1

యిర్మియా 36:20-26 చదువుడి. రాజాస్థానములో ఏమి సంభవించినది. మరియు ప్రవక్త యొక్క హెచ్చరికకు అక్కడున్న నాయకుల స్పందన ఏవిధముగానున్నది?

ప్రమాదము పొంచియున్న సమయములో యూదా ప్రజలకు దేవుని యొద్ద నుండి యిర్మియా ప్రవక్త స్వరము ద్వారా ప్రవచన వర్తమానము వచ్చెను. అనేక సంవత్సరాల నుండి యూదా జనాంగము యెడల దేవుడు తన అసంతుష్టిని ఒక హెచ్చరిక రూపములో తెలియపరుస్తూ వారిని బబులోను రాజ్యము జయించి బందీలుగా చేసుకొని వారి దేశము నుండి దేశ బహిష్కృతులుగా తీసుకొని పోవుదురని హెచ్చరించెను (యిర్మియా 6:8-19; యిర్మియా 26) వారు విధేయత చూపిన యెడల దేవుడు వారిని రక్షించాలని ఆశపడుతున్నాడు.

యూదా చేయుచున్న పాపములు అనేకులు యిర్మియా కాలములో నిరంకుశ పాలన యూదాలో కొనసాగుచున్నది. ఏవిధముగాను వారిలో మార్పు రావడము లేదు. విగ్రహారాధనను, బిడ్డలను బలియర్పించుట, వ్యభిచారము, నిరంకుశత్వము మొదలైనవన్ని విచ్చలవిడిగా జరుగుచున్నవి. అయినప్పటికి ప్రవక్తయైన యిర్మియా హెచ్చరికల వర్తమానాలను వారు వినలేదు. ప్రవక్తగా తన సేవలను అందించే సమయము త్వరలో పూర్తికానైయుండగా దేవుడు ఇంకా తీవ్రముగా తన ప్రవక్తను వాడుకొనుటకు మూర్ఖముగా ప్రవరిస్తున్న తన ప్రజలకు కలుగబోయే విపత్తులు గూర్చి హెచ్చరికలను పంపిస్తూనే ఉన్నాడు. యూదా ప్రజలు వినవొల్లని వారుగా ప్రవర్తిన్తున్నను దేవుడు ఎల్లప్పుడు వారిని వివోచించే దృక్పథములోనే పనిచేయుచున్నాడు.యిర్మియా 32లో భూమిని కొని, క్రయ పత్రములను భద్రర్చమని దేవుడు యిర్మియాకు సెలవిచ్చెను. "ఇండ్లను పొలములను ద్రాక్షతోటలను కొనుడి. తిరిగి మీరు వాటిని అనుభవింతురు" అని చెప్పెను (యిర్మియా 32:15).

మారుమనస్సు పొంది దిద్దుబాటు చర్యలను తీసుకొనుమని ఒక రకమైన చిట్టచివరి హెచ్చరికగా వర్తమానమును వ్రాసి వారికి వినిపించమని దేవుడు ఎంతో ప్రేమతో భావించినవాడై యిర్మియాకు చెప్పెను. ఈ వర్తమానమునకు యెహోయాకీము యొక్క ప్రతి స్పందన దేవుని దృష్టిలో బహు తుచ్ఛమైనదిగా ఎంచబడెను. దేవుని వర్తమానమును ఆయన ప్రవక్తను యెహోయాకీము తిరస్కరించెను.

యిర్మియా 36:27-31 చదువుడి. యెహోయాకీము యొక్క ఉల్లంఘన చర్యకు దేవుడు ఏవిధముగా స్పందించెను?

కొన్నిసార్లు దేవుని వర్తమానాలను ధ్వంసం చేసినట్లయితే ఆ వర్తమానము దానంతట అదే అదృశ్యమైపోతుందనే నమ్మకము కలుగుతుంది. దేవుని యొక్క ప్రవచన మాటలను

వినుటకు ఇష్టపడకపోయినంత మాత్రాన దేవుని వర్తమానము తుడిచి వేయబడదు. మన ఉల్లంఘన వైఖరి వలన కలిగే నష్టము రెట్టింపు అవుతుంది. దానివలన కలిగే దుష్ట ఫలితమును మరియు మన పిల్లలు ఎదుర్కొనవలసి యుంటుంది. రాజైన యెహోయాకీము తెలియజేసిన విషయము ప్రతిమానవునికి భయంకరమైన హెచ్చరికగా ఉండాలి. (యిర్మియా 36:30,31) మన సొంత నాశనమునకు మనమే కారణమైనట్లు దేవుని హెచ్చరికలను నిర్లక్ష్యము చేస్తాము. అందుచేత మన పాపములకు శిక్షగా కీడును పొందుకుంటాము.

ప్రజలు దేవుని యెడల తిరస్కార ధోరణిని చూపించినప్పటికి దేవుడు తన ప్రేమా స్వభావమును మన యెడల ఏవిధముగా చూపించెను?

మంగళవారం **నవంబరు 10**

వర్తమానమును ధ్వంసం చేయుట : భాగం-2

ప్రవచించు కృపావరము అనుగ్రహింపబడిన మానవులు అనేక రీతులలో ప్రతిస్పందిస్తారు. ప్రవక్తయైన మోషే విషయంలో ఇశ్రాయేలు జనాంగము వాగ్దాన భూమిలో ప్రవేశించవలసిన సమయములో వారు ఎదుర్కొనబోవు శత్రువులకు భయపడి మోషే అహరోనుల మీద బహిరంగముగా తిరుగుబాటు చేసారు. అటు తరువాత కొన్ని సంవత్సరములకు రాజైన యెహోయాకీము దేవుని యొక్క ప్రవచన వాక్యమును నాశనము చేయుటకు దేవుని వర్తమానమును తగల బెట్టెను.

ఇవేవో ఎక్కడో ఒకప్పుడు జరిగిన సంఘనలు కాదు. పురాతన ఇశ్రాయేలు మరియు యూదా రాజ్యముల చరిత్రలలోనికి వెళితే ఒకటి లేక రెండుసార్లు మినహాయించి ప్రతీసారి ప్రవక్తలు అందించే వర్తమానములను ఆవిధముగానే తిరస్కరించుట వారికి పరిపాటి.

2దినవృత్తాంతములు 36:15,16 చదువుడి. తన ప్రవక్తల ద్వారా దేవుడు పంపిన వర్తమానములను యూదా ప్రజలు ఏవిధముగా స్పందించారు? యూదా ప్రజల యొక్క ప్రవర్తనను బట్టి చివరికి దేవుడు ఎట్టి ప్రతిచర్య తీసుకొనెను.

యిర్మియా యొక్క ప్రవచనములను ప్రచురించే సేవ, రాజులుగా పరిపాలన చేసిన యోషీయా, యెహోయహాజు, యెహోయాకీము, యెహోయబిన్ మరియు సిద్కియా వరకు కొనసాగినది. బబులోను సామ్రాజ్యమునకు రాజైన నెబుకద్నెజరు తన నాయకత్వము క్రింద యూదా రాజ్యమును ముట్టడి చేయుటకు, యూదా రాజ్యము ద్వారము యొద్ద నిలిచియున్నాడు. ఒక సంవత్సరము యూదా రాజైన సిద్కియా పరిపాలన చేయుచుండగా యిర్మియా ద్వారా ప్రకటింపబడిన అన్ని ప్రవచనములు నెరవేరెను (2దిన 36:11). బైబిలు ఈవిధముగా పేర్కొనెను. "అతడు తన దేవుడైన యెహోవా దృష్టికి చెడునడత నడుచుచు ఆయన నియమించిన ప్రవక్తయైన యిర్మియా మాట వినకయు, తన్ను తాను తగ్గించుకొనకయు ఉండెను" (2దినవృత్తాంతములు 36:12).

యిర్మియాకు ఇవ్వబడిన ప్రవచించే వరమును, ఇచ్చిన వివరణను గమనించండి. యిర్మియాయే నేరుగా దేవునితో మాట్లాడినట్లు కనిపించెను. అయినప్పటికి సిద్కియా ప్రవక్త

యెదుట తనను తాను తగ్గించుకొనలేదు. అయినప్పటికి ఒక సామాన్య మానవుడుగా యిర్మియా మనందరి వలెనే పాపిగా ప్రభువునకు ప్రతినిధిగా ఆయన పక్షముగా మాట్లాడెను.

అనేకమంది ప్రవక్తలలో యిర్మియా కూడా ఒక ప్రవక్తయై యుండెను అనేక శతాబ్దముల నుండి దేవుడు తన ప్రజల యొద్దకు ప్రవక్తలను పంపిస్తూనే ఉన్నాడు. (నిర్గమ 3:15; కీర్తన 105:26; మలాకి 3:1; యెషయా 6:8; యిర్మియా 25:4; మత్తయి 11:13; లూకా 11:49) ఎవడును నశింపవలెనని యిచ్చయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు (2పేతురు 3:9) విశ్వాస ఘాతుకులైపోవుచున్న తన ప్రజలు మారుమనస్సు పొంది ఆయన అనగ్రహించు రక్షణ వాగ్దానమును వారి యెడల నెరవేరునట్లు దేవుడు విడువక ఆయన చేసిన ప్రయత్నమునే పురాతన మరియు యూదాల చరిత్రయైయున్నది.

ప్రజల చరిత్రలో బాగా ఆలస్యమైపోయిన సమయములో యూదాకు దేవుడు తన కృపను యిర్మియా ద్వారా తెలియపర్చినా యూదా రాజు వినయముతో విశ్వాసముతో, మారుమనస్సుతో దేవుడనుగ్రహించు నడుపుదలను స్వీకరించుటకు బదులు దేవుని ప్రవక్తను హేళన చేసి వెకిలి నవ్వుతో పంపించెను.

ప్రవక్తలను ఎగతాళి చేస్తూ దేవుని వాక్యమును దిక్కరించి, కోపపడుతూ యూదా ప్రజలు రాజు యెడల ప్రవర్తించిరి. నేడు మనము కూడా ఆవిధముగానే ప్రవర్తిస్తున్నాము? లేక దేవునికి వినయము చూపిస్తున్నామా?

బుధవారం **నవంబరు 11**

వేషధారణ

ఇతరులు గతములో చేసిన పనులను నీవు ఎపుడైనా చూసి ఆ ప్రజలు చేసినట్లు నేనైతే చేసియుండను! అని అనుకున్నావా? అయితే మన మట్టుకు మనము నమ్మకముగా ఉంటూ, ఇతరులు చేసినట్లు మనము చేయకుండా తరచుగా, వాళ్లు ప్రవర్తించినట్లు మనము కూడా ప్రవర్తిస్తూ అదే పొరపాట్లను అనేకమారులు చేయుచున్నట్లయితే, బహుశ మనస్ఫూర్తిగానే గుడ్డివారముగా చేసుకున్నట్లువుతుంది. ఇదే నియమమును గూర్చి యేసు మాట్లాడుతూ ఈలాగు చెప్పెను. "వేషధారీ! మొదట నీ కంటిలో నున్న దూలమును తీసికొనుము. అప్పుడు నీ సహోదరుని కంటిలోనున్న నలుసును తీసివేయుటకు నీకు తేటగా కనబడును" (మత్తయి 7:5).

మత్తయి 23:30-35 చదువుడి. ఏ ప్రాముఖ్యమైన, బాధాకరమైన విషయాన్ని యేసు ఇక్కడ మాట్లాడుతున్నాడు? యేసు మాటల నుండి ఎటువంటి హెచ్చరికలు తీసుకొనవచ్చును.

పరిసయ్యుల యొక్క వేషధారణతో కూడిన వారి ప్రవర్తనను బట్టి యేసు ఈ వాక్యాలలో చూపిన ద్వేషమునకు కొంత అర్థమున్నది. వారు మార్పు చెందుటకు అవకాశము లేనంత రీతిలో వారి వేషధారణను అంతకంతకు ఘోరముగా చూపిస్తున్నారు. పరిసయ్యులు అనుసరించుచున్న మతమును యేసు చూడగలిగినంత చూచెను. వారు పొడవాటి అంగీలు

ధరించి పొకి సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారనియు, లోపల చచ్చిన వారి ఎముకలతోను కల్మషముతోను నిండియున్నదనియు, అలాగే వారు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా కనబడుచున్నారనియు, లోపల వేషధారణతోను, అక్రమముతోను నిండియున్నారని చెప్పెను (మత్తయి 23:27,28) వారు వారి పాపములను ఒప్పుకొనరు. చివరికి వారి పాపములను ఎత్తి వారికి చూపినను మారు మనస్సు పొంది, రక్షింపబడుడి అని యేసు మరల మరల చెప్పినను వారిలో మార్పురాలేదు.

వారితో యేసు మాట్లాడిన తరువాత, వారిని వేషధారులు అని పిలుచుటలో ఆశ్చర్యములేదు. వారిని గూర్చి యేసు ఈ విధముగా పలికెను. "అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీకు శ్రమ" (మత్తయి 23:14,15,23,25,27 చూడుడి).

వారి జీవిత విధానములో ఒక విషయాన్ని చెబుతారు. దానిని వారు చేయరు. చెప్పనివి వారు చేస్తారు. ప్రవక్తల యెడల వారు అవిధముగా ప్రవర్తించారు. ప్రవక్తల సమాధులను సుందరీకరించాలనుకున్నారు. ఆవిధముగా చేయుట ద్వారా విశ్వాసమును కొనియాడుచున్నట్లు భావించారు. అయితే ప్రాముఖ్యమైన విషయాలలో అనగా ప్రవక్తల మాటలననుసరించి మారుమనస్సు పొందే విషయంలో వారు ఆవిధంగా చేయుటకు నిరాకరించారు. దానికి బదులుగా ప్రవక్తల వర్తమానాలలో ఉన్న అర్ధమును గౌరవించకుండా, వారు ప్రవక్తలతో కలిసి అధికారమును, కరుణను పంచుకొనుటకు ఆశ చూపేవారు. దేవుని సేవకుల యొక్క గోరీలు, శ్మశాన వాటికలకు మెఱుగుపెట్టుటకు ఆలోచన చేసినపుడు, వారు దేవుని సేవకుల రక్తమును చిందించుటకు ఎన్నడు పూనుకొనలేదు అని గర్వముగా చెబుతూనే, అదే సమయములో ప్రవక్త కన్నా హెచ్చయిన మెస్సియానే హత్యచేయుటకు ప్రణాళికలను సిద్ధము చేయుచున్నారు.

అదే పనిని మనమైతే చేయుము అనే సూత్రాన్ని అమలు పర్చుటకు వెలుపల చాలా మతపరమైన నిష్ట పాటిస్తూ అంతరంగికముగా తిరుగుబాటు, దురాశ మరియు ద్వేషమును పాటించడము న్యాయమా?

గురువారం నవంబరు 12

మనకు మందలింపుగా ఉండుటకు

పాతనిబందన గ్రంథములో వ్రాయబడిన ఇటువంటి సంఘటనలన్నియు అసత్యమైనవి, విచారకరమైనవిగా కనిపించినను వాటిని ఒక మంచి కారణముతో అందులో పొందుపరచబడినవి. ఆదర్శవంతముగా ఆలోచిస్తే వాటి నుండి కొన్ని పాఠములను అనగా దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిన యెడల ఏమి సంభవిస్తాయో అనే పాఠములను నేర్చుకొనుటకు వీలవుతుంది.

1కొరింథి 10:6-12 చదువుడి. అపొస్తలుడైన పౌలు ప్రకారము ప్రవక్తలు బైబిలులో వ్రాసిన విషయాలను ప్రవక్తలకు దైవావేశము ద్వారా దేవుడు ఎందుకిచ్చెను?

.....

ఈ వాక్యములో పౌలు భూతకాలమును, వర్తమాన కాలమును ఒక తిన్నని గీతతో జత చేసెను. అనగా పురాతన ఇశ్రాయేలును మరియు ప్రభువును రక్షకుడునైన యేసును

అంగీకరించుటకు కారణమైన నేటి క్రైస్తవ సంఘమును ఒకే అంశము క్రిందికి తెచ్చెను (గలతీ 6:14-16).

పురాతన కాలములో మానవ జాతి దేవునితో ఎదుర్కొనిన అనుభవాలను అవి మంచివే గాని చెడ్డవే గాని వాటిని నేడు ఉపేక్షించకూడదని లేక నిజానికి పురాతన కాలము నాటి ప్రజల వలె నేడు మనము చెడు విషయాలవైపు ఆశతో వెళ్ళకుండు నిమిత్తము అది సహాయపడులాగున వాటిని ఉదాహరణలుగా దేవుడు అనుమతించెను. (1కొరింథి 10:6) వేరొక మాటలో చెప్పాలంటే గతము ఎల్లపుడు భవిష్యత్తునకు తరచుగా ఒక ఆరంభము వంటిది. వర్తమానములోను మరియు భవిష్యత్తులోను సంభవించుచున్న వాటికి సంభవించనైయున్న వాటికి, గతములో సంభవించినవి ఒక ఉదాహరణగా ఉంటాయి.

అయితే దేవుని ఉద్దేశము ప్రకారము గత కాలములో ప్రజలు చేసిన తప్పులను నేడు మనము కూడా చేయకూడదనియు, అవి మనకు కేవలం మందలింపుగా ఉండాలనే సంకల్పముతో ఉంచెను. లేఖనాలు మరియు ప్రవచన వర్తమానములకు మనము విధేయులమైన యెడల విని నేర్చుకొనినచో మన జీవితములు స్థిరపరచబడును మరియు మనము ఐశ్వర్యవంతులమవుదుము. (2దినవృ 20:20). కొంతమందికి సొంత గృహము, కార్లు, అన్న వస్త్రములు మరియు ఇతర భౌతిక సంపద అన్నియు ఆధ్యాత్మిక ఐశ్వర్యము క్రిందకే వస్తాయి. దేవుడు మన అవసరాలు తీర్చెదనని వాగ్దానము చేసి యుండగా మన ఆత్మలు కూడా వర్ధిల్లాలని ఆయన కోరుకుంటున్నాడు (మూడవ యోహాను 2) అయితే క్రైస్తవ జీవితములో యదార్ధమైన ఆత్మయ నిండుదనము కలిగియుండాలంటే దేవుని యొక్క వర్తమానములకు విధేయులమై జీవించవలెను.

దేవుడు వృధాగా మాటలను ఉపయోగించడు. ఆయన మాట్లాడినప్పుడు ఆ మాటలు నిత్యత్వమునకు చెందినవి (యెషయా 40:8). ఆయన అధికారము సామర్థ్యత ఎన్నటికి అంతము కానివి "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను" (1కొరింథి 10:11) దేవుని మాటలు గత ప్రజలకు నిజమైనపుడు అవే మాటలు నేడు మనకు ఎందుకు వర్తించవు?

అపనమ్మకత్వమును గూర్చి, దేవుని ప్రజలు చేసిన తిరుగుబాటును గూర్చి చదివినపుడు వాటి నుండి నీవేమి గుణపాఠములను నేర్చుకుంటావు? అట్టి కార్యములే మీరును చేయకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారు?

శుక్రవారం — నవంబరు 13

అదనపు అధ్యయనం

ఆమె వర్తమానములను స్వీకరించుట, ఇతరులకు వాటిని అందించుట.

ఆర్థర్ వైట్, ఎలెన్ జి వైట్ యొక్క మనుమడు మరియు ఎలెన్ వ్యవస్థకు పూర్వ డైరెక్టర్ లెక్కల ప్రకారము, ఆమె జీవిత కాలములో అతని నాయనమ్మకు వందల కొలది దర్శనములు, ప్రవచనాలకు సంబంధించిన కలలు కలిగినవని చెప్పెను. కొన్ని దర్శనాలు కొన్ని నిమిషములనుండి అనేక గంటల వరకు కొనసాగెడివి. ఆమె అటువంటి దర్శనములో

నిమగ్నమైయున్నట్లు ఎక్కువ సంఖ్యలో జనము గుంపులుగా చూచినట్లు వారే సాక్ష్యమిస్తుండేవారు. కొన్ని సందర్భాలలో ఆమెను విమర్శించేవారు సహితము ఆమె దర్శనములో ఉండడాన్ని చూచి ఆమెను పరీక్షించాలనుకొనేవారు. ప్రజలకు సాక్ష్యార్థమై కొన్ని పరీక్షలను చేసేవారు.

బైబిలు కాలము నాటి ప్రవక్తల వలెనె ఎలెన్ కూడా ఆమెకు దర్శనము వచ్చినపుడు మానవాతీతమైన దృశ్యమును అనుభవించేది. 1868లో జేమ్స్ వైట్ ఆమె దర్శనములో ఉన్నపుడు ఎటువంటి భౌతికమైన స్థితిలో ఉంటారో అన్ని వివరాలతో ఒక నివేదికను సమర్పించారు. ఆ సమయములో ఆమె చుట్టూ ఏమి సంభవించినను వాటితో ఎట్టి సంబంధము ఉండెడిది కాదు. పూర్తిగా అచేతనము అనగా స్పృహ లేని స్థితిలో ఉండెడిది. ఆమె చుట్టూ ఏమి జరుగుతుందో ఆమెకు తెలిసేదికాదు. ఆమె ఊపిరి పీల్చుకొనేది కాదు. ఆమె శరీర కండరాలు దృఢముగా మారిపోయేది. ఆమె కీళ్ళు బిగుసుకొని కదలికలు చేయలేని స్థితిలో ఉండేది. అంగ విక్షేపములు చాలా స్వేచ్ఛగాను, మనోహరముగాను ఆమె కనిపించేవారు. కన్నులు తెరుచుకునే ఉండెడివి. ఆమె తనకు కలిగిన దర్శనము నుండి బయటకు వచ్చినపుడు తాత్కాలికముగా కొంత సమయము కంటి చూపును కోల్పోయెడిది. కంటి చూపును ఎన్నడు దర్శనము వల్ల కోల్పోలేదు. ఆమె ఎంత సమయము దర్శనమందుంటుందో అది ఎవరి స్వాధీనములోను లేదు (జేమ్సు వైట్ జీవిత సంఘటనలు పుటలు 271-274 చూడుడి).

బైబిలు కాలములలో వలెనె, ఆమెకు వచ్చిన వర్తమానముల విషయములో ప్రజలు వేర్వేరు విధాలుగా స్పందించేవారు. కొందరు ఆమె ద్వారా వచ్చిన దేవుని సలహాలను అంగీకరించేవారు. కొందరు తిరస్కరించేవారు. ఆమె ఆ విషయములో ఇట్లా చెప్పెను. దేవుడు తన ప్రజలకు నన్ను వారి లోపములను ఎత్తి చూపించుట కొరకు పంపించెను. అట్టి భారమైన బాధ్యతను దేవుడు నా భుజములపై మోపినపుడు ఆ వర్తమానము ఎవరికి సంభవించినదో నిర్ణయించుట వలనే అట్టి వారే ఆ వర్తమానము స్వీకరించుట, తిరస్కరించుటయా అని వారే నిర్ణయించుకుంటారు. నాయంతట నేను ఈ అసౌకర్య పనిని ఎన్నిక చేసుకొనలేదు. మనుష్యుల మన్ననలు లేక తిరస్కారములను స్వీకరించుట కొరకు నేను ఎన్నిక చేసుకున్న పని కాదు. మన విమోచన పనియొక్క నామమున ఆయన బలముతో నేను ఎంతవరకు పనిచేయగలనో అంతవరకు చేస్తాను. నా పని నన్ను నేను మెచ్చుకొనుటకు కాదు గాని తండ్రి చిత్తమును నెరవేర్చుటయే నా విధి – సంఘమునకు సాక్ష్యములు సంపుటి 4, పుట 231, 232.

ఎలెన్ వర్తమానాలను తిరస్కరించినవారు అపసమ్మకముచే తిరస్కరించిరి. అంటే వేదాంతపరమైన అవగాహన బట్టి కాదు. దేవుడామెకు అనుగ్రహించిన కృపా వరమును బట్టి విమర్శించిన వారితో మృదువుగా వ్యవహరించెడిది. సంఘ సాక్ష్యములు సంపుటి 1, పుట 328.

> దేవుడామెకు అనుగ్రహించిన వర్తమానాలే నిజమైన రుజువు అని ఆమె నమ్మెను. ప్రజలు యదార్థముగా సత్యము కొరకు వెదకుచున్నచో వారు దేవుడిచ్చిన వరము న్యాయమైనదో కాదో తేల్చుకుంటారు. వారికి మంచి అవగాహనను దేవుడు అనుగ్రహించాలని కోరుకుంటుంది – సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 4, పుట 231.

❋✶❋